AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.24/2023/SP/TS** **Date: 27-06-2023**

# నామస్మరణ ఉద్యమం - భజన కేంద్రముల స్థాపన

ఆత్మీయులైన జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు,

సాయిరాం!

ఏ అవతారంలో లేని విధంగా శ్రీ సత్యసాయి అవతారంలో, బాబావారు స్వయంగా ఒక సంస్థ స్థాపించి, యావత్ మానవాళి ఉద్ధరణకు భజనలు, సేవలు, సత్సంగముల వంటి అత్యంత సులభమైన కార్యక్రమాలను నిర్దేశించి, మనతో ఆచరింపచేసి తరించే మార్గాన్ని దయతో ప్రసాదించారు.

అట్టి శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో బాధ్యులుగా ఉన్న మనం సంస్థ వ్యాప్తికి మనవంతు సాధన చేసి, మన తోటివారు లబ్ధి పొందే మార్గాన్ని సుగమం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. దీనికి గల మార్గాలలో, నామస్మరణ ఉద్యమములో భాగంగా ప్రతి సమితి పరిధిలో ఒక నూతన భజన కేంద్రమును ప్రారంభించడం ఒక ముఖ్య కార్యక్రమమని శ్రీ సత్యసాయి సేవా సంస్థల దక్షిణ మండల అధ్యక్షులు **prof Mukundan** గారు పదే పదే నొక్కి చెబుతున్నారు.

## భజన కేంద్రము (భజన సెంటర్) అనగా నేమి, ఎక్కడ, ఎలా ప్రారంభించాలి ?

ప్రతి వీధిలో ఒక భజన కేంద్రం ఉండాలని అనేక సంవత్సరాల క్రితమే స్వామివారు ఆదేశించిన విషయము మనందరకూ విదితమే. అసలు భజన కేంద్రం (భజన సెంటర్) అంటే ఏమిటి ?.

1) ఒక గృహములో వారంలో మనం అనుకున్న ఒకరోజు, అనుకున్న నిర్దిష్ట సమయానికి భజన జరిగితే అది భజన కేంద్రం అని చెప్పవచ్చు.
2) సమితిలో ఉన్న సమితి బాధ్యులు, క్రియాశీల కార్యకర్తలు, సేవాదళ్ సభ్యుల ఇళ్ళల్లో ఎవరో ఒకరి ఇంట్లో మనం ఈ విధంగా భజన సెంటర్ ప్రారంభించవలెను.
3) భజన కేంద్రమును సాయి కుటుంబ సభ్యుల గృహములలో ప్రారంబించి, ప్రతివారము నిర్దేశిత సమయములలో భజన నిర్వహించవలెను.

4) ఈ వ్యవస్థను మహిళా విభాగమువారు బాధ్యత తీసుకొని భజన కేంద్రములు సమర్థవంతముగా నిర్వహించునట్లు చూడవలెను.

5) ఇట్టి భజన కేంద్రములు భజనకు సంబంధించిన మార్గదర్శకములు పాటిస్తూ భజనకు చుట్టుప్రక్కల వారిని కూడా ఆహ్వానించవలెను. భజన నిరాడంబరముగా భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడవలెను.

ముఖ్య గమనిక : శ్రీ సత్యసాయి భజన కేంద్రం అనునది శ్రీ సత్యసాయి సేవా సమితి అనుబంధం. దీనికి స్వయంప్రతిపత్తి లేదు. పూర్తిగా సంస్థ నియమ నిబంధనలకు లోబడి కన్వీనర్ సూచనల ప్రకారం మహిళా విభాగం వారిచే నిర్వహించబడుతుంది.

ప్రతి సమితి పరిధిలో కనీసం ఒక నూతన భజన కేంద్రమును 2023 ఆగస్టు 31 లోపు ఒకటి మరియు జన్మ దినోత్సవం లోపు రెండవ భజన కేంద్రము (భజన సెంటర్) ఏర్పాటు చేసుకునేలా ప్రణాళికలు వేసుకొని, అమలు పరచాలని మనవి.

జిల్లా మహిళా విభాగం సమన్వయకర్తలు, సమితి మహిళా విభాగం సమన్వయకర్తలు, కన్వీనర్లను పూర్తి భాగస్వాములు చేసి, జిల్లా అధ్యక్షులు సంస్థ వ్యాప్తికి చక్కగా దోహదం చేయు, నూతన భజన కేంద్రములను అనుకున్న ప్రకారం స్వామివారి దయవలన, తప్పకుండా ఏర్పాటు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను.

నూతన భజన కేంద్రముల వ్యవస్థను స్వామివారి దయవలన అత్యంత భక్తి శ్రద్ధలతో తప్పకుండ ఏర్పాటు చేసే ప్రక్రియలో, రాష్ట్ర మహిళా సమన్వయకర్తలు జిల్లా అధ్యక్షులతో, జిల్లా సమన్వయకర్తలతో కలసి భాగస్వామ్యం వహించాలని సూచన.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్